## 10 హెచ్‌పీ మోటర్లను భరించగలరా..?

**- ఈర్ల మధుకర్, రైతు, నడికూడ**



నడికూడ : కాంగ్రెస్ నాయకులు వ్యవసాయానికి 3 గంటల కరెంటు చాలు, 10 హెచ్‌పీ మోటర్లు పెట్టుకుంటే సమయం ఆదా అవుతుందని అంటున్నారు. కానీ, ఈ రెండు ఆలోచనలు అనుమానం లేకుండా రైతులను నట్టేట ముంచేవే. ఎక్కువ భూములు ఉన్న భూస్వాములు ఈ మోటర్లను పెట్టుకోగలరు కావచ్చు కానీ, అలాంటి వారు ఎంత మంది ఉంటారు? గ్రామాల్లో చాలా వరకు సన్నకారు రైతులే ఉంటారు. వారికుండే చిన్న చిన్న కమతాలకు 10 హెచ్‌పీ మోటర్లను పెట్టుకుని భరించగలరా..? పెట్టుబడులు కూడా లేక అప్పులు చేస్తున్నారనే సీఎం కేసీఆర్ రైతుబంధుతో ఆదుకుంటున్నరు. అలాంటిది రూ.వేలు ఖర్చు పెట్టి మోటర్లు పెట్టుకునే పరిస్థితి ఎలాం ఉంటుంది. ఏదో అధికారం లోకి రావాలన్న తపనే తప్ప, కాంగ్రెస్ నాయకులకు రైతులను ఉద్ధరించే ఆలోచనలైతే కన్పిస్తలేవు. సీఎం కేసీఆర్ ముందుచూపుతో చేస్తున్న కార్యక్రమాలతో రైతులు సంతోషంగా ఉన్నారు. కాంగ్రెస్‌ను నమ్ముకుంటే మాత్రం భూములను అమ్ముకోవాల్సిందే..

## కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పాల్సిందే..

**- చల్లా అనిల్‌కుమార్, రైతు, నార్లవాయి**



సంగెం : కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే మూడు గంటల కరెంటు చాలంటుంది అలాంటి పార్టీకి ఈ ఎన్నికల్లో బుద్ధి చెప్పాల్సిందే. వ్యవసాయానికి 3 గంటల కరెంటు ఎట్లాసరిపోతది ఎంత పారకం పారుతుందో వ్యవసాయం చేస్తే తెలుస్తది. వ్యవసాయం చేయనోడు ఏదో మాటలు చెప్తే నిత్యం వ్యవసాయం చేస్తున్న రైతులకు కరెంటు ఎన్ని గంటలు అవసరం ఉందో తెలుస్తది. గతంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు కరెంటు కష్టాలతో రైతులు గోసపడ్డరు. ఎంతో మంది రాత్రి పూట బావులకాడికి పోయి ప్రమాదాలతో ఎంతో మంది సచ్చిపోయిండ్రు. ఇప్పుడు తెలంగాణ ప్రభుత్వం 24 గంటల నాణ్యమైన కరెంటు ఇస్తోంది. దీంతో మూడు పంటలు పండించుకుంటున్నాం. ఏ టైముకు పోయిన బాయికాడికి పోయి మోటర్లు వేసుకుని పారిచ్చుకుంటున్నం. రైతుల కోసం అహర్నిషలు కృషిచేస్తున్న సీఎం కేసీఆర్‌కు రైతులు ఎల్లప్పుడు రుణపడి ఉంటరు. ఈ ఎన్నికల్లో బీఆర్‌ఎస్ పార్టికే ఓట్లేస్తం అదే ప్రభుత్వాన్ని ఎన్నుకుంటం.

## 3 గంటల కరెంటు వద్దు.. 10 హెచ్‌పీ మోటర్ వద్దు

**- పల్లెబోయిన రాజు, రైతు, లక్ష్మీపురం**



పరకాల : రాష్ట్రం రాకముందు పడ్డ కష్టాలు చాలు.. ఇక మళ్లా ఆ కష్టాలు వద్దు. కాంగ్రెస్ నాయకులు ఒకడు మూడు గంటల కరెంటు అంటడు, ఇంకొక్కడు 5గంటల కరెంటు అంటడు. అసలు రైతులకు ఏం కావాలో ఏ ఒక్క కాంగ్రెస్ నాయకుడికి తెల్వదు. వారు చెప్పినట్లు మూడు గంటల కరెంటు ఇస్తే ఒక్క ఎకరం కూడా సరిగ్గా పారదు. గత కాంగ్రెస్ పాలనలో వారు సక్కగా కరెంటు ఇవ్వకపోవడంతో రేయింబవళ్లు పంటలకు నీరందించిన చేతికి వచ్చిన పంటలు ఎండిపోయిన సందర్భాలు ఉన్నాయి. ప్రత్యేక తెలంగాణ వచ్చినంకనే 24గంటల కరెంటుతో పంటలు మంచిగా పండుతున్నయ్. కాంగ్రెస్ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి చెప్తున్నట్లు వారిచ్చే మూడు గంటల కరెంటు వద్దు.. 10హెచ్‌పీ మోటార్లు వద్దు. మళ్లా కేసీఆర్‌కే ఓటేస్తం.. కేసీఆర్ సారే మళ్లా సీఎం కావాలె. 24గంటల కరెంటు రావాలె..

## కాంగ్రెస్ వస్తే వ్యవసాయం దండగే...

**- ఒజ్జెల మల్లేశ్, రైతు, నడికూడ**



నడికూడ : కాంగ్రెస్ నాయకులు చెబుతున్నట్లు కరెంటు 3గంటలు ఇస్తే రాష్ట్రంలో వ్యవసాయం దండగే అవుద్ది. కేవలం 3 గంటల కరెంటుతోని రైతులు వ్యవసాయం చేయడం కల్లే. కాంగ్రెస్‌కి ఓటేస్తే మళ్లీ వెనుకటి రోజులే వస్తాయి. చాలీ చాలని కరెంటు ఇస్తే అర్ధరాత్రిల్లు టార్చిలైట్లు , కాలిపోయిన మోటార్లు పట్టుకుని తిరగాల్సిందే. ఆ రోజుల్లో ఎంతగా ఇబ్బంది పడ్డారో ప్రతి రైతుకు తెలుసు. కరెంటు వచ్చే టైంకు ఎక్కడున్నా, ఎన్ని పనులు ఉన్నా వదిలి వచ్చెటోళ్లు. వచ్చే తొందరలో దారిలో ప్రమాదాలు కూడా జరిగేవి. ప్రస్తుతం కేసీఆర్ ఇస్తున్న 24గంటల కరెంటుతోని ఎప్పుడు వీలైతే అప్పుడు పొలానికి నీళ్లు పారించుకుంటున్నాం. నీళ్ల గురించి గాని, మోటర్ల గురించి గాని,కరెంటు గురించి గాని మాకు సమస్యేలేదిప్పుడు. రైతులు చాలా సంతోషంగా వ్యవసాయాన్ని పండగలా చేస్తున్నారు.

## కరెంటు ఎప్పుడు వస్తదో తెల్వదు

**- కొక్కరకొండ రవి, రైతు,చౌళ్లపల్లి**



ఆత్మకూరు : కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో కరెంటు ఎప్పుడో వస్తదో.. ఎప్పుడో పోతదో తెల్వదు. దీంతో పంటలు ఎండిపోయేవి. పంట మీద రైతుకు నమ్మకం ఉండేదికాదు. గ్రామాల్లో రాత్రి పూట ఇచ్చే కరెంటుతో రైతులు వ్యవసాయ భూములకు నీళ్లు పెట్టేందుకు పోయి కరెంటు షాక్‌లు, పాముల కాటుకు గురై ఎంతో మంది చనిపోయారు. సీఎం కేసీఆర్ వ్యవసాయానికి 24 గంటల కరెంటు సమృద్ధిగా ఇస్తున్నారు. రైతులు అవసరం వచ్చినప్పుడల్లా నీళ్లు పారించుకుంటున్నారు. వ్యవసాయంతో ఎంతో సంతోషంగా జీవిస్తున్నాం. 24గంటల కరెంట్‌ను 3 గంటలకు తగ్గించినట్లయితే, గొడ్డు, గోదాకు గడ్డి కూడా పెంచే పరిస్థితి ఉండదు. 24గంటల ఇచ్చే బీఆర్‌ఎస్‌ను మళ్లీ గెలిపించుకుంటాం. రైతులు కాంగ్రెస్‌ను నమ్మరు. ఆ పార్టీని ఈ ఎన్నికల్లో బొందపెట్టాలి.

## రైతులకు నష్టం చేయడమే కాంగ్రెస్ పని

**- హింగె రవీందర్, రైతు, దామెర**



దామెర : కాంగ్రెస్ మొదటి నుంచి రైతులను నిర్లక్ష్యం చేయడం వలన తీవ్రంగా నష్టపోయాం. ఇప్పుడు మూడుగంటలు, ఐదు గంటలవడం వల్ల పంటలు పండక మళ్లీ ఆత్మహత్యలు చేసుకునే రోజులు వస్తయ్. ఎరువుల కోసం ఎండల్లో నిలబెట్టిన కాంగ్రెస్ నాయకులను, ఆ పార్టీని ఎట్టిపరిస్థితుల్లో నమ్మం. ఆ పార్టీ ఇచ్చే మూడు గంటలతో పంట పొలాలకు నీరు ఎట్లాపెట్టేది? 10హెచ్‌పీ విద్యుత్ మోటార్ పెట్టాలంటున్నరు. అవి ఎవరు కొనిస్తరు? అసలు వారు ఇచ్చే కరెంటే సరిపోదు. ఇప్పుడు సీఎం కేసీఆర్ ఇచ్చే 24గంటల పాటు కరెంటు ఉన్నది. పుష్కలంగా నీరు ఉంది. అన్ని పంటలకు నీరు పెడుతున్నం.కాంగ్రెస్ మాటలను నమ్మం.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED

jobs Apply Now!

★రామకృష్ణ గ్రూప్ (AP, న్యూఢిల్లీ No.1) శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల/పేషెంట్ల సేవకు ఇంటి/వంట పని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లు 12/24 గంటల డ్యూటీ కొరకు కావలెను. ఏజెంట్లకు 5 వేలు కమీషన్. వృద్ధుల/పేషెంట్ల సేవకు వర్కర్లను 24x7 మీ ఇంటికి పంపగలము. 9281452762, 9515108830.
NT-314461

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552
HANAMKONDA
9182777563
9182777618
9182777213
WARANAGAL
9182777556
9182777557
9182777558
JAYASHANKAR BHUPALPALLY
9182777559
MULUGU
9182777135
MAHABUBABAD
9182777554
JANGAON
9182777565

## అధికారుల చుట్టూ తిరగాలె..

**- దామెరుప్పల ఐలమ్మ, కడిపికొండ**



మడికొండ : రైతుల భూములను దోచుకునేందుకే కాంగ్రెసోళ్లు ధరణి తీసేస్తామని అంటున్నరు. మా భూములను రెవెన్యూ అధికారుల ఇష్టారాజ్యంగా ఎవరి పేరుమీద ఎక్కించే అవకాశం ఉంటది. మళ్లీ మా భూముల కోసం ఆఫీసులో అధికారుల చుట్టూ తిరగాల్సి వస్తది. ఏళ్లుగా ఉన్న భూముల సమస్యలు ధరణి వచ్చినంక తీరినయ్. రైతుల సమస్యలను కాంగ్రెస్ పట్టించుకోలేదు. 24గంటల కరెంటు తీసేసి మూడు గంటల కరెంటు ఇస్తామని కాంగ్రెసోళ్లు ఓటు వేయాలని వస్తున్నరు. రైతులకు అండగా ఉన్న కేసీఆర్ మనం గెలుపించుకోవాలే.

## ధరణి తీసేస్తే తీవ్రంగా నష్టపోతాం

**- ఉప్పల శ్రీనివాస్, రైతు, సింగరాజుపల్లి**



దామెర : కాంగ్రెస్ ధరణిని తీసివేస్తే రైతులు తీవ్రంగా నష్టపోతారు. కాంగ్రెస్ హయాంలోనే భూ గొడవలు తీవ్రంగా ఉండేవి. పంటపొలాల వద్ద భూముల లొల్లులు జరిగేవి. పట్వారీలు ఇష్టం వచ్చినట్లు రికార్డులు రాసేవారు. ఒకరి భూమి ఒకరిపై ఉండేది. వాటన్నింటికి సీఎం కేసీఆర్ చెక్ పెడుతూ ధరణి తీసువచ్చిండు. సర్వే చేసి రికార్డుల్లో పేర్లను నమోదు చేసి పట్టాలు ఇచ్చిండు. రైతు బంధు పడుతున్నది. కాంగ్రెస్‌కు ఎక్కడ పనిలేదు. లంచాల కోసం ధరణి తీసేయాలని కాంగ్రెస్ నాయకులు చూస్తున్నరు. ధరణిని తీసివేస్తే పట్వారీల పైసల వసూళ్లు, దళారుల రాజ్యం వస్తది. రైతులమంతా నిండా మునుగుడే. కాంగ్రెస్ విధానాలను తిప్పికొడతాం.

## రైతులకు మంచి చేసింది కేసీఆరే..

**- ఆకినపల్లి బుచ్చిరాములు, రైతు, భీంపల్లి**

కమలాపూర్ : రైతులను ఆదుకున్నది ముఖ్యమంత్రి కేసీఆరే. ఎన్నికలు రాంగనే అందరూ మాట్లాడుతండ్రు. బీజేపీ, కాంగ్రెస్ వాళ్లు వచ్చి ఇది చేస్తం.. అది చేస్తమని మాయమాటలు చెప్పుతుండ్రు. వారి మాటలు నమ్మితే కరెంటు రాదు.. నీళ్లు రావు. పంటలు పండక రైతులు ఇబ్బంది పడాల్సి వస్తది. కేసీఆర్ ఏం తక్కువ చేసిండు. రైతులకు 24గంటల కరెంటు ఇస్తుండు. నీళ్లు ఇవ్వడంతో పాటు పెట్టుబడికి రైతుబంధు ఇచ్చి ఆదుకుంటున్నడు. పంటలు మంచిగ పండుతున్నయ్. రైతులు ఇప్పుడిప్పుడే అప్పుల బాధ నుంచి గట్టెక్కుతున్నరు. కాంగ్రెస్, బీజేపీలు గెలిచినా లాభం ఉండదు.





## పట్వారీ వ్యవస్థంటే మళ్లీ తిప్పలే...

**- దేవులపల్లి జానకీరాములు, న్యూశాయంపేట**

న్యూశాయంపేట : గతంలో పట్వారీ వ్యవస్థ కారణంగా ఎన్నో ఇబ్బందులు పడ్డం. మళ్లీ కాంగ్రెస్ వస్తే పట్వారీ వ్యవస్థను తెస్తమంటున్నది. గిప్పుడున్న ధరణి పోర్టల్ మంచిగున్నది. వీళ్లు వస్తే మళ్లీ భూముల కొట్లాటలు పెట్టేటట్లు ఉన్నరు. గతంలో ఈ ప్రభుత్వాలు రైతుల కష్టాలను పట్టించుకోలేదు. ఎన్నో ఇబ్బందులు పడ్డం. ఇప్పుడిప్పుడే మంచి జరుగుతుంటే, వాళ్లు ఓర్వలేకపోతున్నరు. అయినా వాళ్లు అధికారంలోకి వస్తమని కలలు కంటున్నరు. కాంగ్రెస్ తెలంగాణలో రావడం కష్టమే. వాళ్లను ఎవ్వరు పట్టించుకోరు. ఇప్పుడంతా కేసీఆర్ జమానే నడుస్తున్నది. ఆయనైతనే ప్రజలు, రైతులకు మంచి జరుగుతది.

## ధరణి పోతే రైతుకు గండమే

**- చల్లా కృష్ణారెడ్డి , రైతు, విశ్వనాథపురం**



గీసుగొండ : కాంగ్రెసోళ్ల మాటలు నమ్మితే రైతుకు ఇబ్బంది తప్పదు, కాంగ్రెస్ నాయకులు ఒక్కొక్కరు ఒక్కో మాట మాట్లాడి రైతును కన్ఫ్యూజన్ చేస్తున్నారు. కేసీఆర్ సార్ ధరణి తెచ్చుడుతోనే గ్రామాల్లో భూ సమస్యలు తగ్గినాయి. కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు మా భూములు రక్షణ లేకుండా పోయింది. వీఆర్వో ఎవరి పేరున భూమి మార్చితే రికార్డులో వారిదే భూమి అయ్యేది. రైతులను గోస పెట్టి మూడు చెర్ల నీళ్లు తాగించిన్లు. ఆ రోజులు ఇంకా మార్చిపోలేదు. వీఆర్వో తల్చుకుంటే మా భూములు ఎగిరిపోయేవి. కేసీఆర్ సర్కారు మా భూములపై మాకే అధికారం ఇచ్చిండు. రైతు పట్టాదారు వేలు పెడితేనే భూమి మారుతాంది. ఇంత సక్కగా చేసిన బీఆర్‌ఎస్‌ను కాదని కాంగ్రెస్‌ను ఎట్లా నమ్ముతాం. ధరణి పోతే మళ్లీ పాత రోజుల వలే దళారుల రాజ్యం వస్తాది. ఏ రైతు కూడా ధరణి వద్దని అనుకోడు. ధరణి పోతే రైతుకు గండం మొదలైతది. మళ్లీ కార్యాలయాల చుట్టూ తిరుగుడే అయితాది.